# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
6 జనవరి 2026




## మున్సిపల్ చైర్మెన్ మాదిగలకు కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెందోలి శ్రీనివాస్

**ధర్మపురి, జనవరి 05 ( నినాదం):**

ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ పదవిని మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పీ ఎస్ ధర్మపురి మండల అధ్యక్షులు చెందోలి శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్ హెచ్ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షులు చెందోలి శ్రీనివాస్వి లేకరులతో మాట్లాడుతూ తొలుత ధర్మపురి మున్సిపాలిటీ గా ఉండేదని తదుపరి కాలంలో గ్రామ పంచాయతీ గా మార్చారని , గత ప్రభుత్వ హయాంలో మళ్లీ మున్సిపాలిటీ గా ఏర్పడిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు అటు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవి కాని మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ పదవి కాని ఎస్సీ లకు కేటాయించక పోవడం దురదృష్టకరమని అన్నారు. ఇన్ని సంవత్సరాల్లో ఏ ఒక్క సారి మాదిగలకు రిజర్వేషన్ కేటాయింపు జరగలేదని ఇది రాజ్యాంగం కల్పించిన హక్కులు విధివిధానాలకు విరుద్ధంగా ఉందన్నారు. కనీసం ఈ మున్సిపల్ ఎన్నికల్లో అయినా స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదిగలకు తగిన న్యాయం చేయాలని కోరారు . అనాదిగా మాదిగలకు అన్యాయమే జరుగుతోందని అన్నారు. రాజ్యాధికారం కోసం మాదిగ జాతి ఇప్పటివరకు అలుపెరగని పోరాటం చేస్తోందని స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకొని రాజకీయానికి అతీదూరం ఉన్న మాదిగలకు ఈ సారి ధర్మపురి మున్సిపాలిటీ చైర్ పర్సన్ ను మాదిగ జాతికి కేటాయించాలని ఎస్సి రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయిళ్ళ రవికుమార్ , బొల్లారపు మహేష్, బొల్లరపు రాజేష్, ఆశు తదితరులు పాల్గొన్నారు.



## కొడ్తిమాట్ తండాలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**ఖానాపురం జనవరి5 ( నినాదం ) :**

ఖానాపురం మండలంలోని కొడ్తిమట్ తండాలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖానాపురం పశువైద్యాధికారిణి, పశు వైద్యాధికారుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి రైతులను ఉద్దేశించి మాట్లాడు తూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించాలన్నారు. జున్నుపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుందన్నారు. రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలన్నారు. గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ లకావత్ ఈసందర్భంగా వసంత ప్రవీణ్ మాట్లాడుతూ పశు వైద్యశిబిరం తండాలలో నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణా ప్రాంతాలలో రైతులు పశు సంపదను కాపాడుకోని అర్థికిభి వృద్ధి సాధించాలన్నారు. ఈ శిబిరంలో కొడ్తిమాట్ తండా గ్రామ సర్పంచ్ లకావత్ వసంత ప్రవీణ్, ఉపసర్పంచ్ గుగులోత్ అమల కిషన్ గోపాల మిత్ర సూపర్ వైజర్ యండి. జహంగీర్ , గోపాల మిత్రులు సీహెచ్. లక్ష్మి నారాయణ, కె.నరసింహచారి, ఎండీ.మాజిద్, సాగర్, రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన చేల్పూరు వార్డు సభ్యులు

**జమ్మికుంట, జనవరి 5 (నినాదం)**

హుజురాబాద్ మండల పరిధిలోని చెల్పూర్ గ్రామ పంచాయతీలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పలువురు వార్డ్ సభ్యులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలోని వార్డుల అభివృద్ధి కావాలంటే అవి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమని ప్రణవ్ సారథ్యంలో గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ ఆదేశాల మేరకు ప్రణవ్ బాబు సమక్షంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాయంలో గ్రామాల అభివృద్ధికి అత్యధికంగా నిధులు విడుదల చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని అన్నారు. తప్పకుండా చేల్పూరు గ్రామ అభివృద్ధికి పాటు పడతామని వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మహాదేవపూర్ జనవరి 5,(నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో మహదేవపూర్ సర్పంచ్ హసీనా భాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ వార్డు సభ్యులు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలుర, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి , డిటిఎఫ్ మండలాధ్యక్షుడు మడక మధు, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, జోనల్ బాధ్యులు వీరేశం, మండల బాధ్యులు తిరుపతిరెడ్డి, రజితతో పాటు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండగట్టు అభివృద్ధిని ఓర్వలేకనే ఎమ్మెల్యే మేడిపల్లిపై విమర్శలు

### పులి ఆంజనేయులు గౌడ్
### జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్




**కరీంనగర్, జనవరి 5(నినాదం)**

జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ గారు నేడు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.నేత మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్రంగా ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ,నిన్న చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత సుంకే రవిశంకర్ గారు కరీంనగర్ వేదికగా పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సుంకే రవి శంకర్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన అదే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పక్షాన మేము కొన్ని ప్రశ్నలు అడగదలుచుకున్నాము, కొండగట్టుకు సంబంధించినటువంటి విషయంలో నిన్న కొంతమందిని పక్కన కూర్చోబెట్టుకుని కొండగట్టుకు సంబంధించిన అభివృద్ధి విషయంలో, చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యమన్న గారి మీద కొన్ని ఆరోపణలతో పాటు కొన్ని విధాలుగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం జరిగింది.కేవలం చొప్పదండిలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి అభివృద్ధిని ఓర్వలేక చొప్పదండి నియోజకవర్గం లోని కొండగట్టులో ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం అయినటువంటి పవన్ కళ్యాణ్ 35 కోట్లకు సంబంధించిన నిధులతో ధర్మ సత్ర గదు లతో పాటు మాల విరమణ మండపం నిర్మాణం కోసం నిధులు కేటాయించడం వెనుక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి ఉందన్న వాస్తవాలను జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేస్తున్న ఆరోపణలను పట్ల ఒకసారి పునరాలోచించుకోవాలి.10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో చొప్పదండి నియోజకవర్గంతో పాటు కొండగట్టులో కనీసం త్రాగడానికి నీటి సదుపాయం కూడా కల్పించలేదు.

రెండు సంవత్సరాల పాలనలో ఇప్పటికే 80 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేస్తున్న మేడిపల్లి సత్యం గారు చేసిన అభివృద్ధిపై చర్చించడానికి మేడిపల్లి సత్యం పక్షాన రావడానికి మేము సిద్ధం.కొండగట్టు వేదికగా జేఎన్టీయూ వద్ద బహిరంగ చర్చకు మేము సిద్ధం

చొప్పదండి నియోజకవర్గం లో జేఎన్టీయూ తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా.కొండగట్టు దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నాడు పార్లమెంటు సభ్యులుగా ఉన్న మా నాయకులు పొన్నం ప్రభాకర్ ప్రారంభించిన మాట వాస్తవం కాదా సమాధానం చెప్పాలన్నారు.

ఈ సమావేశంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, తాడిచెర్ల సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నేతలు రామిడి రాజిరెడ్డి, పురం రాజేశం, రామిడి తిరుపతిరెడ్డి, సర్దార్ దన్నా సింగ్, వంగల విద్యాసాగర్, కోల రమేష్ , వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయద్దు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 47 దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం శాఖలు వారిగా 350 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ వచ్చే వారంలోపే పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. చాలా శాఖల్లో పెండింగ్ అధికంగా ఉందని, దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు





## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జనవరి 05(నినాదం)**

సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లేనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ , అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సోమవారం మొత్తం (72) దరఖాస్తులు వచ్చాయని అందులో అందులో రెవిన్యూ శాఖ 35, మున్సిపాలిటీ 13, పంచాయతీ రాజ్ శాఖ 05, జిల్లా అభివృద్ధి సంస్థ 05, గృహ నిర్మాణ శాఖ 03, గిరిజన సంక్షేమ శాఖ 02 చొప్పున వివిధ శాఖలకు దరఖాస్తులు వచ్చాయి.మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన పర్వతపోజు సుమలత తాను క్రాఫ్ట్ కోర్సు పూర్తి చేసి ఖాళీగా ఉంటున్నానని తనకు కంబాలపల్లి పాఠశాలలో ఖాళీగా ఉన్న క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రాం నగర్ కాలనీ కి చెందిన అనంతుల కళ్యాణి మొదటి జాబితాలో తన పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని అట్టి మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు ను ఇప్పించాలని కోరారు. సీరోలు మండలం కాంపెల్లి గ్రామానికి చెందిన బానోత్ ప్రవీణ్ తనకు గత సంవత్సరం గిఫ్ట్ డీడ్ క్రింద భూమి రిజిస్ట్రేషన్ అయిందని అట్టి భూమి యొక్క పాసు పుస్తకాలని ఇప్పించాలని కోరారు.గూడూరు మండలం నాయకపల్లి గ్రామానికి చెందిన కోడి స్రావంతి తనకు వికలాంగుల సర్టిఫికేట్ వచ్చి 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంతవరకు వికలాంగుల పెన్షన్ పొందట్లేదని అట్టి వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, జిల్లా ఉద్యానవన అధికారి జి. మరియన్నా, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ,బిసి, ఎస్టీ, మైనార్టీ అధికారులు శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కృష్ణవేణి, సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హన్మనాయక్, వెల్ఫేర్ అధికారిని సబిత, సివిల్ సప్లై అధికారి రమేష్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రజిత, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రహదారిపై గుంతను పూడ్చిన యువత

**మహాముత్తారం, జనవరి 05(నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి–బోర్లగూడెం ప్రధాన రహదారిపై, బోర్లగూడెం గ్రామ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పడిన భారీ గుంతను పలువురు యువకులు పూడ్చివేశారు. ఈ గుంత కారణంగా గత కొంతకాలంగా వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతూ, ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. ఈ రహదారి మేడారం వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ప్రజలు, భక్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే సమస్యపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, ప్రజల భద్రత దృష్ట్యా పెగడపల్లి నివాసి, బీఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర ఆనంద్ నాయక్ నాయకత్వంలో బోర్లగూడెం గ్రామ సర్పంచ్ ధర్మసింగ్ సహకారంతో స్థానిక యువత బి.ఆర్.ఎస్ నాయకులు ఇనుముల శ్రీరామ్, పంతకాని రాజు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గుంతను పూడ్చివేశారు. తాత్కాలిక పరిష్కారంగా, ఇసుక, కంకర, సిమెంట్‌ను సమకూర్చి, పెగడపల్లి బోర్లగూడెం గ్రామాల యువత ఐక్యంగా పనిచేసి, రహదారిని సమతలంగా మార్చి వాహనాలు సురక్షితంగా వెళ్లేలా చేశారు. దీంతో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగింది. ఈ సందర్భంగా కొర్ర ఆనంద్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసే పనులు ముఖ్యమే కానీ, ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాల్సినప్పుడు యువత ఒక్కటై ముందుకు రావాలని, రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయడం మన అందరి బాధ్యత అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సర్పంచ్ ధర్మసింగ్ , చిరంజీవి , పంతకాని రాజుతో పాటు యువకులకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్రికెట్ టోర్నీకి అనూహ్య స్పందన

**మహాదేవపూర్ జనవరి 5, (నినాదం):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్(ఎం పి ఎల్): క్రికెట్ టోర్నీకి అనూహ్య స్పందన లభిస్తుంది. ఈ టోర్నమెంట్ లొ వివిధ గ్రామాల నుండి వచ్చిన జట్లు పోటీ పడుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజు ప్రతి మ్యాచ్ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉత్సాహభరితంగా సాగుతుంది. సోమవారం పోలీస్ టీం వర్సెస్ రెబల్ టీం మధ్య జరిగిన పోటీలో మహాదేవపూర్ పోలీస్ టీం 6 వికెట్లు కోలిపోయి 135 పరుగులు చేయగా రెబల్ టీం సైతం ఏ మాత్రం తగ్గకుండా ఆరు వికెట్లు కోల్పోయి 124 పరుగులు సాధించింది. పోటా పోటీగా జరిగిన ఈ మ్యాచ్ లో పోలీస్ టీం విజయం సాధించింది. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యం ఉన్న యువ క్రీడాకారులను వెలికితీయటంలో పోలీసులు నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ఉత్సాహంగా ఉల్లాసభరితంగా సాగుతుండటం విశేషం.

## ప్రసవం తర్వాత బాలింత మృతి

### ఆస్పత్రి ముందు మృతదేహంతో బంధువుల నిరసన
### ఆర్మూర్ సీ.ఐ. హామీతో సద్దుమణిగిన ఆందోళన...





**ఆర్మూర్, జనవరి 5 ( నినాదం):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. మగ బిడ్డకు జన్మనిచ్చిన కొద్దిసేపటికే శ్రీలత అనే బాలింత మృతి చెందింది. ఆర్మూర్ ప్రాంతానికి చెందిన శ్రీలత ప్రసవం కోసం స్థానిక ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరింది. అక్కడ ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే, డెలివరీ సమయంలో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమించింది. మెరుగైన వైద్యం కోసం ఆమెను జిల్లా కేంద్రంలో గల మరో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో శ్రీలత ప్రాణాలు విడిచింది.శ్రీలత మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ఆమె బంధువులు ఆసుపత్రి ఎదుట భారీ ఆందోళనకు దిగారు. మృతదేహంతో ఆసుపత్రి ముందు బైఠాయించి, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న స్థానిక ఆర్మూర్ సీ.ఐ. సత్యనారాయణ గౌడ్, పోలీసులతో విచ్చేసి ఘటనా స్థలానికి చేరుకుని, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బంధువులు తమ ఆందోళనను విరమించారు.

## పోలీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్, జనవరి 5(నినాదం)**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాలోని పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అసోసియేషన్ తీసుకుంటున్న చొరవను అభినందించారు. నూతన సంవత్సరంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సిబ్బంది కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల సురేందర్ ఎస్ఐ, శ్రీనివాస్ ఎస్ఐ, ఇతర అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్ ఆధారిత హాజరు విధానం పాటించాలే

### ఆదేశాలు బేఖాతరు చేస్తే చర్యలు తప్పవు
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఆధార్ ఆధారిత హాజరు విధానంను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి అనంతరం అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కార్యాలయానికి హాజరైన వెంటనే ఉదయం ఒకసారి, విధి నిర్వహణ పూర్తయ్యాక సాయంత్రం వెళ్లేటప్పుడు రెండోసారి బయోమెట్రిక్ యంత్రంలో హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో జారీ చేసిన ఆదేశాలను కొందరు సిబ్బంది బేఖాతరు చేస్తున్నట్లు గమనించామని, ఇకపై ఆధార్ ఆధారిత హాజరు నమోదు చేయని పక్షంలో సీసీఏ నిబంధనల ప్రకారం కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగుల పనిదినాలు, హాజరు వివరాలు పూర్తిగా ఆధార్ ఆధారిత హాజరు డేటా ఆధారంగానే పరిగణనలోకి తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి హాజరు విధానాలను ఆమోదించబోమని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఈ నిబంధనలను కచ్చితంగా పాటించేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమయ పాలన, క్రమశిక్షణ, పనితీరు మెరుగుదల కోసం ఈ హాజరు విధానం అమలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ

06 జనవరి 2026



## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**తూప్రాన్, (నినాదం):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2026 సంవత్సర క్యాలెండర్ ను తూప్రాన్ ఆర్డీవో గారు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గారు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని, బడుగు బలహీన వర్గాల పిల్లల అభివృద్ధి కోసం పాటుపడాలని, అందులో సామాజిక స్పృహ కలిగిన టిపిటిఎఫ్ పాత్ర ఉండాలని కోరారు. ఈ సారి పదవ తరగతిలో జిల్లాలోనే తూప్రాన్ మండలం ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో ఉపాధ్యాయులు బాగా పని చేశారని అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారి శ్రీ డా. పార్వతి సత్యనారాయణ గారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పని చేస్తున్నారని, ఉపాధ్యాయులు అన్ని పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధానకార్యదర్శి వెంకటస్వామి, రమేష్ చారి మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ముందువరుసలో ఉంటుందని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, పూర్వ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాల గౌడ్, జిల్లా కౌన్సిలర్ కిష్టయ్య, మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు నరేందర్, సత్యమ్మ, పద్మ, మంజుల,ఆర్ ఐ నాగరాజు గారు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు బిఆర్ఎస్ నాయకులు

## సోయం వీరభద్రం ఆశీర్వాదం



**దమ్మపేట, జనవరి 5(నినాదం):** మండలంలోని పార్కలగండి గ్రామంలో కుంజా దావీదు-పార్వతి దంపతుల మనవడు, మనవరాల ఓణీల మరియు పంచకట్టు వేడుకలలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం, మాజీ సొసైటీ ఛైర్మన్ రావు జోగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకురాలు వగ్గేల పూజ లతో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, బిఆర్ఎస్ యువజన నాయకులు కాకా శివ శంకర్ ప్రసాద్, పద్దం అశోక్ తధితరులు పాల్గొన్నారు.

## కటికనపల్లి పాలకవర్గానికి సన్మానం




**ధర్మారం, జనవరి 5 (నినాదం) :** మండలంలోని కటికనపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా సన్మానించారు వివరాల్లోకి వెళితే కటీనపల్లి గ్రామంలో సర్పంచ్గా బోనగిరి లచ్చయ్య ఉపసర్పంచి భువనగిరి అజయ్ కుమార్ లు విజయం సాధించగా వీరితో పాటు వార్డు సభ్యులుగా ఎన్నికైన మానుపాటి సాయిలు బల్ల శ్రీనివాస్ గుజ్జేటి కనక లక్ష్మి మల్లెత్తుల రవి తుమ్మ స్వప్న తాళ్లపల్లి హేమలత ఉట్ల పుష్పలత , సురేష్ లను పి ఎస్ సి డాక్టర్ గౌతమ్ ఏఎన్ఎం స్వప్న మరియు అంగన్వాడి టీచర్లు ఆవుల అరుణ శేరి లక్ష్మి కోనేటి రజిత ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు అంజలి సంధ్యలు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

### అన్నయ్య గౌడ్‌ను పరామర్శించిన

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**సుల్తానాబాద్, జనవరి 05(నినాదం):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జిల్లా గ్రంథాలయ సం స్థ చైర్మన్ తండ్రి అంతటి రాయలింగు గౌడ్ ఇటీ వల గుండెపోటుతో మరణించడంతో వివిధ అభి వృద్ధి పనుల నిమిత్తం విచ్చేసిన పెద్దపల్లి పార్ల మెంటు సభ్యు డు వంశీకృష్ణ అంతటి అన్న య్య గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. అన్నయ్య గౌడ్ కు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆ యన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ గజబింకార్ జగన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, దుగ్యాల సంతోష్ రావు,న్యాతరిదేవేందర్,గాదాసు రవీం దర్, నోముల శ్రీనివాస్ రెడ్డి, సజ్జద్ తదితరులున్నారు.

# ‘ప్రజావాణి’కి జిల్లా అధికారులు హాజరుకావాలి

### స్పష్టం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ అర్బన్, జనవరి 5 (నినాదం):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణిలో పాల్గొనాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 70 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి, పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తరహాలోనే జిల్లా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం ప్రగతిని పర్యవేక్షించేందుకు ఆన్లైన్ విధానాన్ని అవలంభిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని హితవు పలికారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కాకూడదని, కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు తరలివచ్చి ప్రజావాణిలో వినతులు, ఫిర్యాదులు అందిస్తారని, జిల్లా అధికారులు అందుబాటులో ఉంటూ పరిష్కరిం చేందుకు అనువుగా ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతోందనే విషయాలను తెలుసుకునేందుకు, శాఖా పరమైన అంశాలను గమనించేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రజావాణిలో పాల్గొనాలని, ప్రజలు సమర్పించే అర్జీలన పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, మండల ప్రత్యేక అధికారులు జిల్లా ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆయా కార్యక్రమాలు, పథకాల అమలు తీరును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ప్రతి శాఖ పనితీరు సమర్ధవంతంగా ఉండాలన్నారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నందున, సంబంధిత అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని అన్నారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిళ్లకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఫాం-6, ఫాం-7 పరిష్కారంలో స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తదితరులు ఫిర్యాదులు స్వీకరించగా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు కలెక్టర్ ను ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించారు.

### కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన

## ఏకైక నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి



- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్

**మునుగోడు, జనవరి 5 (నినాదం):** మునుగోడు నియోజకవర్గంలో చలమల్ల కృష్ణారెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అనడం పద్ధతి కాదని, మునుగోడు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ అన్నారు. వారు మునుగోడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 2022లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో రాష్ట్రంలో, ముఖ్యంగా మునుగోడు లో కాంగ్రెస్ పార్టీ లేదు కతం అయిపోయింది అనే పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌తో ఎమ్మెల్యేగా, గెలిచిన రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు. చేరిన తర్వాత బిజెపి పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అటు రాష్ట్రంలో ఇటు మునుగోడు లో కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలనే ప్రయత్నం చేశాడు. క్లిష్టమైన సమయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను గట్టిగా పట్టుకొని, నిస్వార్థంగా పార్టీ కోసం నిలబడిన నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అని అన్నారు. ఆ కఠిన సమయంలో ఒక్క కార్యకర్త కూడా అధైర్య పడకుండా, ప్రతి ఒక్కరికి అండగా నిలిచి ధైర్యం తో ముందుకు సాగుతూ, పార్టీని నిలబెట్టిన వ్యక్తి కృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. ఈ విషయం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్త కు తెలుసని అంత కష్టపడి పనిచేసిన ఆయనను నియోజకవర్గంలో తిరుగనీయబోమని అనడం మండల అధ్యక్షుడికి ఇది పద్ధతేనా అని అన్నారు. 18 నెలలు పార్టీ కోసం కష్టపడి పాదయాత్ర చేసి, పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు కృష్ణారెడ్డి. అన్ని నెలలు కష్టపడి పార్టీని బతికిస్తే 2024 ఎన్నికల్లో పార్టీ టికెట్ దక్కకపోవడంతో కొంత అసంతృప్తితో బాధపడుతూ, ఇది కాదు, ఇలా ఉంటే బాగుండదు. నా మునుగోడు నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలంటే, నేను ఎమ్మెల్యేగా పోటీ చేసి తీరాలి అని భావించి ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు బీజేపీ పార్టీలు చేరి ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే ఎన్నికల అనంతరం. బిజెపి పార్టీకి రాజీనామా చేసి, ఆయనను అభిమానించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోరిక మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీప్దాస్ మున్షీ సమక్షంలో , గాంధీభవన్‌లో తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌లో చేరారు. ఈ విషయం మునుగోడు నియోజకవర్గం ప్రజలందరికి తెలుసు. పార్టీలు చేరిన దగ్గర నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎనలేని సేవలు చేస్తున్నాడు. ముఖ్యమంత్రి సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలకు సేవలు అందిస్తూ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడు. అలాంటి నాయకుడిని “కాంగ్రెస్ పార్టీ కాదు” అని అనడం అవివేకం అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటున్న చాలా మంది నాయకులు కూడా బై ఎలక్షన్ సమయంలో ఇతర పార్టీలకు వెళ్లి, తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారే. గత ఏడాదిన్నర కాలంగా పార్టీ అభివృద్ధి కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కాదని చెప్పే నైతిక హక్కు ఎవరికీ లేదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క నాయకుడు గమనించాలి. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ,రాష్ట్రస్థాయిఉజిల్లాస్థాయి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు చలమల్ల కృష్ణారెడ్డి ఇకపై కాంగ్రెస్ పార్టీ కాదని ఎవరు కూడా మాట్లాడవద్దని కోరారు.ఇప్పుడు ఆయనపై విమర్శలు చేస్తున్న నాయకుడే ఒకప్పుడు చలమల్ల కృష్ణారెడ్డి వెంట ఉండి, ఆ తర్వాత స్వార్థ ప్రయోజనాల కోసం. పార్టీ మారాడని ప్రజలకు ఆ విషయం తెలుసని గుర్తు చేశారు.అ సందర్భంలో కూడా, “మన వాడే” అని భావించి ఆయనను చలమల్ల కృష్ణారెడ్డి దగ్గరకు తీసుకొని కాంగ్రెస్ పార్టీలో ఆదరించారు. అలాంటప్పుడు ఇప్పుడు మరొకరిని మెప్పించేందుకు మాట్లాడడం సరికాదని అన్నారు.పూటకో మాట మాట్లాడకుండా, ఎప్పుడూ ఒకే విధమైన స్థిరమైన వైఖరితో మాట్లాడితేనే ప్రజల్లో దీర్ఘకాలం నాయకుడిగా నిలబడగలరని తెలియజేశారు. ఇప్పటికీ నలుగురికి సహాయ సహకారాలు అందిస్తూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి పై అసత్య ప్రచారాన్ని మానుకోవాలని అసత్య ప్రచారాలు చేస్తూ మనసుకు గాయం కలిగించే పని చెయ్యొద్దని, ముమ్మాటికి చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కి చెందిన గొప్ప నాయకుడిని, గొప్ప లీడర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై

## పలు పార్టీల నాయకులతో సమావేశం



- మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్, జనవరి 05(నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయ కులతో సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ క మిషనర్ తిప్ప రాజు రమేష్ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి వార్డులో ఓటర్ జాబితా లో ఇచ్చిన ఫిర్యా దుల మేరకు పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చిన ఓటర్ జాబితాలోని సమస్యలను విశదీకరించి, చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్,బిజెపి, బి ఆర్ ,ఎస్ నాయకులు, మేనేజర్ అలీముద్దీన్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా జడ్జి, సీ.పీలను

## కలిసిన కలెక్టర్





**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 5 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా పాలనాధికారి ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరత లక్ష్మిని, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై వారు కొద్దిసేపు చర్చించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీ.పీని కలిసి పూల బొకే అందించారు.

### జీపు అదుపు తప్పి

## వ్యక్తి మృతి





**గుండాల, జనవరి 5 (నినాదం):** సోమవారం మండల పరిధిలోని శెట్టుపల్లి గ్రామపంచాయతీ శెట్టుపల్లి గ్రామంలోని పెరిక రామకృష్ణ(34) వృత్తిరీత్యా జీపు డ్రైవర్. అతనికి డ్రైవింగ్ లో 15 సంవత్సరాల అనుభవం ఉంది. ప్రమాదవశాత్తు శెట్టుపల్లి నుండి శంభునిగూడెం వచ్చే దారిలో నల్లచెలక మూల మలుపు వద్ద అతడు నడిపే జీవు అదుపు తప్పి ఆ దుర్ఘటనలో అతను మృత్యువాత పడ్డాడు. స్థానిక ఎస్సై నాగుల్ మీరా కేసు నమోదు చేసి, పంచనామా కోసం మృతదేహాన్ని ఇల్లందు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 6 జనవరి 2026

### చేనేత కార్మికులకు సహజసిద్ధ

# రంగుల అద్దకం పై శిక్షణ

మహాదేవపూర్ జనవరి 5,(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని చేనేత కార్మికులకు సహజసిద్ధ రంగుల అద్దకం పై శిక్షణ శిక్షణనిర్వహించారు.పట్టు వస్త్రాలపై పట్టు దారం తో సహజ సిద్ధంగా తయారైన కలర్ల అద్దకం పైవిద్యాసాగర్ హ్యాండ్లూమ్స్ నిర్వహక శిక్షకుడు మహాదేవపూర్ మండలకేంద్రంలోని తస్సార్ కాలనీ చేనేత కార్మికులకు శిక్షణ ఇచ్చాడు. పట్టువస్త్రాల అద్దకంపై ఇప్ప పూలు తుమ్మ చెక్క బంతిపూలు కోతిమీరతో నాచురల్‌కలర్ల తో పట్టు వస్త్రాల అద్దకం పై 30 మంది చేనేత కార్మికులకువిద్యాసాగర్ హ్యాండ్లూమ్స్ నిర్వాహకుడు కొయ్యలగూడెం కు చెందినదుద్యాలశంకర్ శిక్షణ ఇచ్చాడు. గతంలోమహాదేవపూర్ మండల కేంద్రం లోని తస్సార్‌కాలనీ కి చెందిన చేనేత కార్మికులకు నాబార్డ్ ద్వారా పట్టువస్త్రాలపైనాచురల్ కలర్ల అద్ధకం శిక్షణ అందించాడు. సోమవారం నాడు వారికిమండల కేంద్రంలో చేనేత కార్మికులకు పట్టు వస్త్రాలపై నాచురల్ కలర్ల అద్దకంసర్టిఫిట్లను అందజేశారు.ఈ కార్యక్రమం లో గొర్రె బాపు, శంకరయ్య,గోరెంట్ల శ్రీనివాస్, బిల్ల సదాశివు, గంజి శంకరయ్య, రెడ్డి సదాశివు,గొర్రె హరిశంకర్, గంజి రాజబాబు. జైన వీరయ్య, బేగడ సత్యం, రాజేష్,గోంద్రాల రాకేష్, గొర్రె అజేయ్ కూమర్. ప్రదీప్, గోరెంట్ల శివ.తదితరులు పాల్గోన్నారు.

## ముస్లింల గంధం ర్యాలీ



**మల్హార్ జనవరి 05 (నినాదం):** మల్హార్ మండలం కొయ్యుర్ గ్రామంలో ముస్లిం సోదరులు గంధం ర్యాలీ కొయ్యుర్‌నుండి బేగంపేట వరకు అంగరంగ వైభవంగా కులమాత భేదాలు లేకుండా కొయ్యుర్‌ముస్లిం సోదరులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లాకావత్ సవేందర్ ఎండి కలిమోద్దీన్, గౌస్, ఎస్సై గౌస్,కమల్, హబ్బు,అఫ్రోజ్, ఫెరోజ్, హెూలీ,సమీర్, సోహెల్, సాయక్, లకావత్ తిరుపతి తదితరులుపాల్గొన్నారు

### మాజీ జెడ్పిటిసి దశరథ్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన


# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు



**మహేశ్వరం జనవరి 5 (నినాదం):**
కడ్తాల్ మండలం గడ్డమీదతండగ్రామ పంచాయితీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి నాయక్ ఈరోజు బి అర్ యస్ పార్టీలో చేరడం జరిగింది.గడ్డ మీది తండా సర్పంచ్ చిట్టి రమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ సమక్షంలో బి. ఆర్.ఎస్. పార్టీలోకి రావడం జరిగింది.ఈసందర్భంగా గడ్డమీది తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరు పేద గిరిజనులకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అలాగే కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలో చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలు చూసి గడ్డమీది తండా సర్పంచ్ చిట్టి రమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి సమక్షంలో బి. ఆర్.ఎస్.పార్టీలోకి రావడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్. శీను నాయక్.మాజీ ఉపసర్పంచ్ రమణ నాయక్. వార్డు సభ్యులు దేవుల నాయక్.లక్ష్మణ్ నాయక్. సోమ్లా నాయక్. సరియా నాయక్. భీమన్ నాయక్. బన్సీనాయక్. మోహన్ నాయక్. రవి నాయక్. సక్రు నాయక్.పవన్ నాయక్. నవీన్ నాయక్.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన కట్టడాల పరిరక్షణ మన బాధ్యత

### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ తోనే సాధ్యం



**మహేశ్వరం జనవరి 5 (నినాదం):**
ఆధ్యాత్మిక వారసత్వానికి నిలువెత్తు నిదర్శనమైన గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు నా వంతు సంపూర్ణ సహకారాన్ని అభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సాధ్యమన్నారు.ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని పురాతన ప్రసిద్ధ గచ్చుబావి శివాలయంలి మరియు కోనేరును ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సందర్శించారు.ఈ సందర్భంగా... శిథిలావస్థ నుండి ప్రస్తుతం గొప్ప సంకల్పంతో కూడిన పునరుద్ధరణ పనులతో కొత్త రూపాన్ని సంతరించుకుని తరతరాల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిస్తున్న శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,అనంతరం జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ..గత 50 రోజులుగా గచ్చుబావి శివాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్నామని,నన్ను ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం చేస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఆలయం మరియు కోనేరు అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు,"పురాతన దేవాలయాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా అందరం కృషి చేద్దామని తెలుపుతూ,గత 50 రోజులుగా స్వామి సేవలో భాగంగా గచ్చుబావి శివాలయ పునరుద్ధరణ పనులకు ముందుకు వస్తున్న కల్వకుర్తి ప్రజలకు మరియు యువతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు..

**ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు...**
ఆలయాన్ని సందర్శించి,పునరుద్ధరణ పనులను తన గొప్ప సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని,శాలువాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో.. ఆలయ అర్చకులు,గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ హంతకుల ఉరితీత పూర్వాపరాలు







అమృత సర్ లోని స్వర్ణ దేవాలయం కేంద్రంగా బింద్రెన్ వాలా తదితరులు ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న నేపద్యంలో, స్వర్ణ దేవాలయాన్ని ఉగ్రవాదుల నుంచి విడిపించే చర్యగా ఆపరేషన్ బ్లూ స్టార్ కు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ ఆదేశమిచ్చారు. భింద్రన్ వాలే, అమ్రిక్ సింగ్, షూబేగ్ సింగ్ వంటి ప్రముఖులు సహా, ఆ ఆపరేషన్ లో చాలామంది మరణించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం సైన్యం పక్షన 79మంది, ఉగ్రవాదుల వైపున 492 మంది మరణించారు. ఐతే ఇతరుల కథనాల ప్రకారం సైనికులు 500 కన్నా ఎక్కువ సంఖ్యలోనూ, ఇతరులు 3వేల మంది, వీరిలో అధిక సంఖ్యాకులు సైనికచర్యలో చిక్కుకు పోయిన సాధారణ భక్తులు, చనిపోయారు. ఈ చర్యకు ప్రతీకారంగా ప్రధాని నివాసంలోనే ఆమె అంగరక్షకులే ఇందిర దారుణ హత్యకు పాల్పడ్డారు.

ఈ దారుణ సంఘటన జరిగిన రోజు ఏమి జరిగిందో తెలుసుకుందాం. 1984 అక్టోబర్ 30 మధ్యాహ్నం ఇందిరా గాంధీ చేసిన చివరి ప్రసంగాన్ని ఎప్పటి లాగే ఆమె సమాచార సలహాదారు హెచ్‌వై శారదాప్రసాద్ తయారు చేశారు. ఆరోజు ఆమె ముందుంగా తయారు చేసుకున్న ప్రసంగ పాఠం కాకుండా సొంతంగా మాట్లాడారు. ఆమె మాట్లాడే తీరులోనూ మార్పు కనిపించింది. ఇదిర ప్రసంగం ఇలా సాగింది: ‹నేనీ రోజు ఇక్కడున్నాను. రేపు బహుశా ఇక్కడ ఉండక పోవచ్చు. నేను ఉంటానా, ఉండనా అన్న దానిపై నాకేమీ బాధ లేదు. నేను సుదీర్ఘ కాలమే జీవించాను. నేను ప్రజాసేవలో నా జీవితాన్ని గడిపినందుకు గర్వపడుతున్నా. నేను నా చివరి శ్వాస వరకూ సేవ చేస్తూనే ఉంటాను. నేను చనిపోతే నా ఒక్కో రక్తం బొట్టూ దేశాన్ని పటిష్టం చేయడానికి తోడ్పడు తుంది.› ఆ రాత్రి ఢిల్లీకి చేరుకునే సరికి ఇందిర బాగా అలసి పోయారు. ఆ రోజు రాత్రి ఆమె చాలా తక్కువ సేపు నిద్రపోయారు. ముందు గదిలో పడుకున్న సోనియా ఉదయం 4 గంటల సమయంలో ఆస్థమా మందు వేసుకోవడం కోసం బాత్రూంకు వెళ్లినప్పుడు ఇందిర మెలకువతోనే ఉన్నారు. ఆమె కూడా తన వెనుకే బాత్రూం వరకూ వచ్చారనీ, మందు వెదకడంలో తనకు సహాయం చేశారనీ సోనియా గాంధీ తన పుస్తకం ‹రాజీవ్›లో రాశారు. మళ్లీ ఇబ్బంది కలిగితే తనను పిలవమనీ, తాను మెలకువ తోనే ఉంటానని ఇందిర తనకు చెప్పారని సోనియా రాశారు. తక్కువ అల్పాహారం తీసుకుని, ఉదయం ఏడున్నరకల్లా ఇందిర తయారయ్యారు. ఆ రోజు ఆమె నల్లటి అంచున్న కాషాయ రంగు చీర కట్టుకున్నారు. మొదటి అపాయింట్‌మెంట్ పీటర్ ఉస్తీనోవ్‌తో. ఆయన ఇందిరా గాంధీపై ఒక డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఒక రోజు ముందు జరిగిన ఒడిశా పర్యటనలో కూడా ఉస్తీనోవ్ ఆమెను చిత్రీకరించారు. ఇందిర అక్బర్ రోడ్ వైపు నుంచి వైట్ గేట్ వైపు వెళుతున్నప్పుడు ఆమె ధావన్‌తో మాట్లాడుతున్నారు. ఆరోజున కార్యక్రమాల గురించి ధావన్ ఆమెకు వివరిస్తున్నారు. ఇంతలో అక్కడ డ్యూటీలో ఉన్న ఓ సెక్యూరిటీ గార్డు బియాంత్ సింగ్ రివాల్వర్ తీసి ఇందిరా గాంధీపై కాల్పులు జరిపాడు. బుల్లెట్ ఆమె కడుపులో దిగింది. ఇందిరా గాంధీ కింద పడుతు న్నప్పుడు దిగ్భ్రాంతి చెంది కదల లేక పోయాడు. బియాంత్ సింగ్ అతనిని కాల్పులు జరపమని గట్టిగా అరిచాడు. సత్వంత్ సింగ్ వెంటనే తన థమ్సన్ ఆటో కార్బైన్ లో ఉన్న మొత్తం 25 బుల్లెట్లను ఆమె శరీరంలోకి దించాడు. అప్పుడు అందరికన్నా వెనకాల నడుస్తూ వచ్చిన రామేశ్వర్ దయాళ్ ముందుకు పరిగెత్తే క్రమంలో అతను కూడా మరణించాడు.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్,
కాలమిస్ట్

## జడ్పిటిసి దశరథ్ నాయక్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరిక



**మహేశ్వరం జనవరి 5 (నినాదం):** కడ్తాల్ మండలం గడ్డమీదతండగ్రామ పంచాయితీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి నాయక్ ఈరోజు బి అర్ యస్ పార్టీలో చేరడం జరిగింది.గడ్డ మీది తండా సర్పంచ్ చిట్టి రమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ సమక్షంలో బి. ఆర్.ఎస్. పార్టీలోకి రావడం జరిగింది.ఈసందర్భంగా గడ్డమీది తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరు పేద గిరిజనులకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అలాగే కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలో చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలు చూసి గడ్డమీది తండా సర్పంచ్ చిట్టి రమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి సమక్షంలో బి. ఆర్.ఎస్.పార్టీలోకి రావడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్. శీను నాయక్.మాజీ ఉపసర్పంచ్ రమణ నాయక్. వార్డు సభ్యులు దేవుల నాయక్.లక్ష్మణ్ నాయక్. సోమ్లా నాయక్. సరియా నాయక్. భీమన్ నాయక్. బన్సీనాయక్. మోహన్ నాయక్. రవి నాయక్. సక్రు నాయక్.పవన్ నాయక్. నవీన్ నాయక్.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు

# సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వ లక్ష్యం



**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహదురుపల్లి పరిధిలోని పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల శాఖ ( రేషన్) దుకాణాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ప్రజా సంక్షమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుందని కొలను హనుమంత రెడ్డి వివరించారు. ప్రజల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యమును రేషన్ డీలర్లు అవినీతికి తావు లేకుండా కార్డుదారులకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా బియ్యం అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము గౌడ్, మైసిగారి శ్రీనివాస్ , కావలి గణేష్, యువజన సీనియర్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, అకుల ప్రేమ్ కుమార్, సదానందం మరియు డబల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం



**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో ౣఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన దమ్మలపాటి ఆచార్య, అక్కిరెడ్డి సత్తిబాబు, బొక్క ధరణి, మిరాకుల ఝాన్సీ, ముత్యపాగ జానకి గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు దరఖాస్తు చేసుకున్నారు. కూన శ్రీశైలం గౌడ్ ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కావాల్సిన ఆర్థిక సహాయంను మంజూరు చేయించారు. సోమవారం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను శ్రీనివాస్ గౌడ్ కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద మూడు లక్షల రూపాయల సిఎంఆర్‌ఆఫ్ చెక్కులు బాధితులు, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహాలు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయిన ఖర్చులు సిఎంఆర్‌ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, చౌద శ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, భరత్ గౌడ్ (ఓబీసీ సెల్), ఉలిపి శ్యామ్, గౌరిశెట్టి శివ ఈశ్వరరావు, మక్బూల్ బాయ్, భరత్, రామకృష్ణారెడ్డి, యాదగిరి, బాలయ్య, నరేందర్, సత్యనారాయణ, శంకర్, లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కోకాపేటలో ఫోర్జరీ సంతకాలతో నకిలీ పట్టాల తయారీ

### -నలుగురిపై కేసు నమోదు

**రాజేంద్రనగర్ జనవరి 5 (నినాదం) :**
గండిపేట మండలం కోకాపేటలో అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి దొంగ పట్టాలతో భూములు విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులపై నార్సింగి పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఈ అవినీతికి పాల్పడినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోకాపేట సర్వే నంబర్ 147 ప్రభుత్వ భూమిలో గతంలో పేదలకు 60 గజాల చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చారు. దాని పక్కన మరికొంత ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిపై కన్నేసిన ఆక్రమణదారులు లక్ష్మరెడ్డి, అనిల్, విశ్వనాథ్, సునీల్ లు ఎలాగైనా ఈ భూమిని కబ్జా చేసి, విక్రయించడం ద్వారా భారీ మొత్తంలో అక్రమంగా సంపాదించాలని పథకం వేశారు. అనుకున్నదే తడువుగా నకిలీ పట్టాలను తయారు చేశారు. ఇందులో అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ఇవే నిజమైన పట్టాలు అని ప్రజలను నమ్మించారు. వీరి మోసం తెలియక నిజమే అనుకొని సుమారు ఎనిమిది మంది ప్లాట్లు కొనుక్కున్నారు. ఈ క్రమంలోనే ఇక్కడ జరుగుతున్న వ్యవహారంపై తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి అనుమానం రావడంతో విచారణ చేయగా నకిలీ పట్టాలను చూపించి అమ్ముతున్నారని తెలిసింది. ఈ విషయమై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా రంగంలోకి దిగిన పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితులు పరారీలో ఉన్నారని త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎవరికైనా ప్రభుత్వం పట్టాలు ఇస్తే అది అధికారుల ద్వారా అందుతుందని, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

## ఆంజనేయస్వామి గుడి నిర్మాణం కోసం రూ.45000 అందజేత



**మహేశ్వరం జనవరి 5 ( నినాదం):**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గడ్డమిది తండా గ్రామ పంచాయితీ పరిధిలో వున్నా అర్లకుంట తండా లో ఆంజనేయ స్వామి నిర్మిస్తున్న గుడి కి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 45000 రూపాయలుతెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇద్దరు కుమారులు పెద్ద అబ్బాయి అఖిల్ చిన్న అబ్బాయి అనిల్ 45000 వేల రూపాయల చెక్కును అర్లకుంట మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమ్లాల్ దశరథ నాయక్ శ్రీరామ్ కిషోర్ నాయక్ రాజు నాయక్

## స్కేటింగ్ లో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయి విజేతలుగా నిలవాలి

### - బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం జి హెచ్ ఎం సి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని రిలే రోలర్ స్కేటింగ్ అకాడమీని బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, స్కేటర్లు 320 మీటర్ల ట్రాక్‌లో సాధన చేసి రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు సాధించాలని ఆకాంక్షస్తూ అందరికీ అభినందనలు తెలిపారు. అలాగే, రిలే రోలర్ స్కేటింగ్ అకాడమీ ప్రారంభించిన రవికాంత్, వంశీ లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నవాబ్ బహాయి, పృథ్వీ, రాజేంద్ర ప్రసాద్, రంగారావు, వీరబాబు, పులికుమార్, రామకృష్ణ, సత్య, గడ్డమీది భరత్ కుమార్ , మంజునాథ్, మధు లకు, అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్కేటర్లు, వారి తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

### -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి5(నినాదం):** పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన లక్ష్మీ అన్విత

### అభినందించిన సర్పంచ్ చొప్పరి శైలజ అంజయ్య



**సుల్తానాబాద్, జనవరి 05(నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మీ అన్విత కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించింది.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి దాదాపు 900 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి అనుబంద గ్రామమైన హనుమండ్లపల్లి గ్రామానికి చెందిన ఏడవ వార్డు సభ్యులు బోయిని విజయ వినోద్ ల కూతురు లక్ష్మీ అన్విత టోర్నమెంట్ ఆర్గనైజర్ సురభి వేణు గోపాల్ నిర్వహించిన ఛాంపియన్షిప్ పోటీలలో అండర్ 12 ఇయర్స్ విభాగంలో చక్కటి ప్రతిభ క నబరిచి సిల్వర్ మెడల్ సాధించడంతో గ్రామ స ర్పంచ్ చొప్పరి శైలజ అంజయ్య, పాఠశాల ప్రిన్సి పల్ గోల్డి బల్బీర్ కౌర్, వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య, కరాటే ఉపాధ్యాయురాలు శ్యామల, వ్యాయామ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి లతోపాటు పలు వురు విద్యార్థిని లక్ష్మీ అన్వితను ప్రత్యేకంగా అభి నందించారు. భవిష్య త్తులో క్రీడల్లో రాణించి తల్లి దండ్రులతోపాటు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని పలువురు ఆకాంక్షించారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 05 (నినాదం):** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేస్తూ ఉండాలని తెలిపారు. పిల్లలకు వసతి గృహాల్లో కల్పిస్తున్న వసతులు, తదితర వివరాలు అన్నింటినీ ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లలో తప్పనిసరిగా పొందుపరచాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు పదవతరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ, వారి వార్షిక పరీక్షల సన్నద్ధత వివరాలు తెలుసుకుంటూ, వారి అనుమానాలు, ఒత్తిడులను దూరం చేయాలని తెలిపారు. జనవరి ఒకటి నుంచి ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని ఈ నెల 31 తేదీ వరకు విజయవంతంగా కొనసాగించాలని అన్నారు. పోలీసు, కార్మిక, శిశు సంక్షేమ, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బాల కార్మికులను బంధ విముక్తులు చేయాలని వివరించారు. బాల కార్మికులను గుర్తిస్తే, 1098 బాలల సంరక్షణ హెల్ప్ లైన్ నంబరుకు సమాచారం అందించే విధంగా ప్రజల్లో అవగాహన కలిగించాలని తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందికి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. నర్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూతన సంవత్సరంలో, శాఖల వారిగా సంవత్సరం పాటు చేపట్టబోయే పనులకు సంబంధించి, మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సర ప్రణాళికలు రూపొందించుకొని, లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలకు సంబంధించిన పుష్కర ఘాట్ల ఏర్పాట్ల గురించి, తహశీల్దార్లు నిర్దేశించిన ప్రొఫార్మాలో వివరాలు వెంటనే అందించాలని తెలిపారు. అనంతరం ఎస్సీ విద్యార్థులకు అందించే ఉపకారవేతనాలకు సంబంధించి, కలెక్టర్ అధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనల భద్రతపై విద్యార్థులకు అవగాహన

### ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

### ప్రతి ప్రయాణం సురక్షితం - ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 05 (నినాదం)** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రంగంపల్లి లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో అరైవ్,అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రత,సేఫ్టీ చర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్,రాంగ్ రూట్,ట్రిపుల్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం అని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగం,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు.సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవచ్చని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్,ఎస్.ఐ రవీందర్,ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

### మరో మేడారం గోదావరిఖనిలో....

## జాతర ఏర్పాట్లు ఊపందుకున్నాయి

- నూతన రూపుతో సమ్మక్క–సారలమ్మ గద్దెలు జాతరకు రంగుల హరివిల్లు
- గద్దెల పునర్నిర్మాణం తుదిదశలో గోదావరిఖని జాతరకు నూతన శోభ
- భక్తుల కోసం భారీ ఏర్పాట్లు జనవరి 15 నాటికే పనులన్నీ పూర్తి
- సమ్మక్క–సారలమ్మ గద్దెలు మెరిసిపోనున్నాయి
- భక్తుల రద్దీకి సమగ్ర ఏర్పాట్లు.. సమ్మక్క–సారలమ్మ జాతర వేడుకలకు కౌంట్‌డౌన్
- సమ్మక్క-సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం శరవేగం భక్తుల సౌకర్యం కోసం భారీ షెడ్లు
- గోదావరిఖని సమ్మక్క సారలమ్మ పునర్నిర్మానంపై నినాదం ప్రత్యేక కథనం...



**గోదావరిఖని, జనవరి 5 (నినాదం):** ఈ నెల 28 నుండి 31 వరకు గోదావరిఖని గోదావరి నది ఒడ్డున జరగనున్న సమ్మక్క–సారలమ్మ మహాజాతర ఏర్పాట్లు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యవేక్షణలో సుమారు ₹6 కోట్లు వ్యయంతో గద్దెల పునర్నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులు చేపట్టారు. మేడారం జాతర నమూనాలోనే వరుసగా సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజులు, పైడిదరాజు గద్దెలను నూతనంగా నిర్మించారు. గద్దల కింద ఐదు అడుగుల లోతు వరకు మట్టి నింపి బలపరచడం ద్వారా భక్తుల రద్దీని సురక్షితంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు ఎలాంటి తొక్కిసలాట లేకుండా దర్శనం చేసుకునేలా గద్దల రెండు వైపులా 16 అడుగుల వెడల్పుతో కొత్త గ్రిల్స్ ఏర్పాటు చేశారు.గద్దెల చుట్టూ 8 అడుగుల ఎత్తుతో ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు ఎడమ–కుడి వైపులా చెరో రెండు అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేశారు.భక్తులు, పూజారులు, సిబ్బంది కోసం భారీ షెడ్, జాతర కార్యాలయం, కంట్రోల్ రూమ్, టికెట్ కౌంటర్లను శాశ్వతంగా ఏర్పాటు చేశారు. వెల్కమ్ ఆర్చ్‌లు, అలంకరణలతో జాతర ప్రాంగణం కొత్త శోభను సంతరించుకుంది.ఈ జాతర పర్మనెంట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం కోసం రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఠాకూర్ మక్కాన్సింగ్ ప్రత్యేక చొరవతో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ సింగరేణి ,ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, కార్పొరేషన్ అధికారులతో పర్యవేక్షిస్తున్నారు.జాతర నిర్మాణం పనులు చూస్తున్న ముఖ్యులు జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి వ్యవస్థాపక చైర్మన్ కనకయ్య సభ్యులు రాయమల్లు, సాయిలు ,వెంకటి పోషం నగేష్ లతో పాటు ఎమ్మెల్యే ద్వారా నిర్మాణ పనులు చూసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీటి బాలరాజు ,సింగరేణి శ్రీనివాసులు ఎప్పటికీ అక్కడే ఉండుకుంటూ నిర్మాణ పనుల సమాచారాన్ని ఎమ్మెల్యేకు చేరేవేస్తూ ఇంకా చేయవలసిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేయించుటకు అక్కడే ఉండి



ఆదేశాలు జారి చేస్తున్నారు.

**ఈ.వో. కాంతారెడ్డి....**

గోదావరి నది ఒడ్డున జరుగుతున్న సమ్మక్క–సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. జనవరి 15 నాటికి అన్ని నిర్మాణ పనులూ పూర్తి చేస్తామని ఈవో కాంతారెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం కొత్తగా గ్రిల్స్ అమర్చడం, రెండు భారీ షెడ్లు నిర్మించడం వంటి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన ఆర్చిపై వెల్కమ్ బోర్డు, రంగురంగుల బొమ్మలు అలంకరణలు జాతర ప్రాంగణానికి కొత్త శోభను తీసుకొస్తున్నాయి.భక్తులు సునాయాసంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని తెలిపారు.

**శ్రీనివాస్ రెడ్డి చైర్మన్...**

సమ్మక్క–సారలమ్మ గద్దెల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ నేతృత్వంలో, ఈ నిర్మాణ కార్యక్రమాలు సింగరేణి,ఎన్.టి.పి. మున్సిపల్ అధికారులు సమన్వయంతో అమలు చేస్తున్నారు.భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచి, అన్ని పనులు నాణ్యమైన విధంగా, తక్షణం పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. భక్తులు దర్శనానికి వచ్చే సమయాల్లో అధిక సౌకర్యం కోసం అదనపు ఏర్పాట్లను కూడా రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పునర్నిర్మాణం పూర్తి అయిన తర్వాత, గద్దెలను సందర్శించే భక్తులు మరింత సౌకర్యవంతమైన, శ్రద్ధపూర్వకమైన వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకుంటారని అన్నారు.

**సీనియర్ కాంగ్రెస్ నేత బాలరాజు**

రామగుండం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ చేపడుతున్నారని తెలిపారు.గోదావరి తీరంలో సమ్మక్క,సారలమ్మ పునర్నిర్మాణానికి 6 కోట్ల రూపాయల అంగరంగ వైభవంగా జాతర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పునర్నిర్మాణంతో మేడారం లాగా ఉత్సాహభరితమైన జాతర వాతావరణం ఏర్పడుతోంది.

**ఉల్లంగుల రమేష్.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు**

అభివృద్ధి అంటే రామగుండం ఎమ్మెల్యే రామగుండం ఎమ్మెల్యేని అంటే అభివృద్ధికి కేరాఫ్ ని రమేష్ పేర్కొన్నారు. గత పాలకులు అభివృద్ధి మరిచారని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే లాగానే ఉందని ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటి వరకు రామగుండం నియోజకవర్గ ప్రజల కోసం అనేక అభివృద్ధి పనులు చేస్తూ అందులో భాగంగా సమ్మక్క సారలమ్మ పునర్నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు..పునర్నిర్మాణంతో భక్తులు మేడారం లాగా ఉత్సాహభరిత వాతావరణంలో దర్శనం చేసుకునే అవకాశం.భక్తుల కోసం అదనపు ఏర్పాట్లు, సౌకర్యాలు పూర్తిగా ఏర్పాటు చేయబడుతున్నాయి.ఎమ్మెల్యే నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

## కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ గెలుపే ఎజెండా

- రామగుండం మేయర్ పీఠమే లక్ష్యం - ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారు
- కూల్చివేతల పాలనకు చరమగీతం పాడాలి - బస్తీబాటతో ప్రజల్లోకి వెళ్లాలి .. బీఆర్ఎస్ పిలుపు - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనవరి 5 (నినాదం):** రామగుండం కార్పొరేషన్‌లో గులాబీ జెండా ఎగురవేయడమే బీఆర్ఎస్ పార్టీ ఎజెండా, లక్ష్యమని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్లో రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండంలో కూల్చివేతలు, కమీషన్లే కాంగ్రెస్ నేతల దినచర్యగా మారాయని పేర్కొన్నారు. చిన్నచిన్న వ్యాపారులను అర్ధరాత్రి కూల్చివేతలతో రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో రామగుండం కార్పొరేషన్‌లో విస్తృత అభివృద్ధి జరిగిందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని గుర్తుచేశారు. సోషల్ మీడియాలోనూ కార్యకర్తలు చురుకుగా ఉండి పార్టీపై వస్తున్న అపప్రధలకు సమాధానమివ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా బస్తీబాట పట్టి ప్రజల్లోకి వెళ్లాలని కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, కౌశిక హరి, మిర్యాల రాజి రెడ్డి, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయిలయ్య యాదవ్, మాజీ జడ్పీటీసి అముల నారాయణ ,మాజీ కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బొడ్డు రవీందర్, కల్వచర్ల కృష్ణ వేణి, బాదే అంజలి, మందల కిషన్ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, తోట వేణు, మేకల సమ్మయ్య యాదవ్, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, కౌటం బాబు, కాల్వ శ్రీనివాస్, జె.వి రాజు, ముదాం శ్రీనివాస్, రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్ ,కోల సంతోష్ గౌడ్, సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ కరవేద స్రవంతి శ్రీనివాస్ రెడ్డి, మేతుకు దేవరాజ్ ,దొమ్మేటి వాసు ,బుర్రి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి ,నూతి తిరుపతి ,ఆర్నపల్లి శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, గుంపుల లక్ష్మి శంకర్ గౌడ్ జక్కుల తిరుపతి సింహచలం రత్నాకర్ రాకం వేణు తోకల రమేష్ చల్లా రవీందర్ రెడ్డి పిల్లి రమేశ్ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి ,కోడి రామకృష్ణ, సట్టు శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్, యాసర్ల తిమోతి, ఇరుగురాళ్ల శ్రావన్, పల్లే శ్రీనివాస్, గుర్రం పద్మ, రమ్య, సూజాత తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడికి సన్మానం



**మంథని, జనవరి 5 (నినాదం):** మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన జాడి ప్రభాకర్ పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియామకం కావడం పట్ల స్థానిక సర్పంచ్ జాడి రామస్వామి హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించి అభినందించారు. సోమవారం ఆరెంద గ్రామంలో గ్రామస్తులందరి సమక్షంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామకమైన జాడి ప్రభాకర్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. గ్రామానికి ఎస్సీ ఎస్టీలకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

### మంత్రులను మర్యాదపూర్వకంగా

## కలిసిన పెండ్యాల మహేష్

**గోదావరిఖని, జనవరి 5 (నినాదం):** తెలంగాణ శాసనసభ లాబీలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌లను కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్టు తెలుస్తోంది. ప్రజలకు మరింత చేరువై సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని నేతలు వెల్లడించినట్లు సమాచారం. మంత్రులను కలవడం ద్వారా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ప్రధాన ఉద్దేశ్యమని పెండ్యాల మహేష్ పేర్కొన్నారు.





## ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం

- తప్పు చేస్తే నిలదీసేది నికార్సైన కార్యకర్తనే
- కమాన్‌పూర్‌లో నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని జనవరి 5( నినాదం):** ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కార్యకర్తలంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాస్సైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. అయితే మంథని నియోజకవర్గంలోమాత్రం ఏండ్ల తరబడి జెండా మోస్తూ పార్టీ కోసం పని చేస్తూ వెంట తిరిగే నాయకులకు పదవులు రావాలని దుద్దిళ్ల శ్రీధర్ కోరుకోదని అన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయిన తర్వాత మొదటి సారి మంథనిలో జరిగిన ర్యాలీలో మాట్లాడిన తీరు ఇందుకు నిదర్శనమన్నారు. ఈసారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కరే పోటీలో ఉండాలని, ప్రతి ఊరిలో తాము చెప్పిన వారినే గెలిపించుకోవాలని అన్నాడని, గతంలో గ్రామాల్లో ఇద్దరు ముగ్గరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ పడితే బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని, ఈసారి అలా జరుగకూడదంటూ చెప్పితే అందరూ సంతోషపడుతూ చప్పట్లు కొట్టారన్నారు. కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏ గ్రామాల్లోనైనా ఒక్కరినే నిలబెట్టారా అని ఆయన ప్రశ్నించారు. అంటే తమ వెంట తిరిగే నాయకులకు పదవి రావడం ఇష్టం లేదనేది తేటతెల్లమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ తన సొంత ఊరిలో ఏకగ్రీవం చేయలేదన్నారు. అయితే ప్రతీ సారి పైసలు పెడితేనే గెలుస్తారని అనుకోవడం అవివేకమని, అలా అయితే ఇక మనలాంటోళ్లు పోటీ చేయడం ఎందుకని ప్రశ్నించారు. గతంలో సమన్వయంతో కలిసి కట్టుగా మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన తాటికొండ శంకర్‌నే మళ్లీ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పైసలే పని చేస్తాయనే ఆలోచన చేయకుండా ప్రజల వెంట ఉండాలని, వారిలో మార్పు తీసుకురావాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.